ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్త విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ.05-07-2025 సమయం 18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. పిల్లలు, మహిళల రక్షణకు తమ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, వారికి లైంగిక వేధింపుల నుంచి రక్షణ కల్పించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు.
2. రాష్ట్రంలో నిర్మాణంలో ఉన్న హైదరాబాద్ టిమ్స్, వరంగల్ మల్టీ స్పెషాలిటీ సహా అన్ని పెద్ద ప్రభుత్వ ఆసుపత్రులలో, ప్రారంభ రోజు నుంచే అన్ని రకాల వైద్య సేవలు అందించాలని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అధికారులను ఆదేశించారు.
3. ఆధునిక సాంకేతికత పట్ల విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని రాష్ట్ర ఐ.టి , శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు కోరారు.
4. నదీ జలాల కేటాయింపులపై తెలంగాణకు అన్యాయం జరిగిన విషయంపై చర్చించేందుకు ముఖ్యమంత్రి చేసిన సవాల్ కు తాను సిద్దంగా ఉన్నానని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు తారక రామారావు తెలిపారు.

**PROTECT CHILDREN:**

పిల్లలు, మహిళల రక్షణకు తమ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. వారికి లైంగిక వేధింపుల నుంచి రక్షణ కల్పించాలని అన్నారు. హైదరాబాద్ లోని డాక్టర్ మర్రి చెన్నారెడ్డి అభివృద్ధి కేంద్రంలో పోక్సో చట్టంపై ఏర్పాటు చేసిన సదస్సులో ముఖ్యమంత్రి పాల్గొని మాట్లాడారు. బాధితుల వేదన విని వారికి రక్షణ కల్పించేందుకు ప్రస్తుత పరిస్థితుల్లో ఇలాంటి రాష్ట్ర స్థాయి సమావేశం ఏర్పాటు చేయడంపై తెలంగాణ పోలీసులను అభినందించారు. లైంగిక వేధింపుల నుంచి అన్ని రకాలుగా రక్షణ

కల్పించాల్సిన అవసరం ఉంద ని, బాలికల సంరక్షణ కోసం తెలంగాణ "భరోసా" ప్రాజెక్టును తీసుకొచ్చిందని పేర్కొన్నారు. దీనికి అనుసంధానంగా 29 కేంద్రాలు పనిచేస్తున్నాయ ని, ఈ కేంద్రాల ద్వారా పోలీసు సహాయమే కాకుండా న్యాయ పరమైన సహాయం , వైద్య సహాయం, కౌన్సెలింగ్ వంటి సేవలను అందిస్తు న్నామని చెప్పారు. దేశంలో భరోసా ప్రాజెక్టును అమలు చేస్తూ పిల్లలకు కూడా సహాయకారిగా ఉండే కోర్టులను తెలంగాణ రాష్ట్రం మొట్ట మొదటగా ఏర్పాటు చేసిందని అన్నారు.

BITE … REVANTH REDDY

ప్రభుత్వం ప్రవేశపెట్టిన అభివృద్ధి పథకాలను అమలు చేయడంలో ఫో క్సో చట్టం , జువైనల్ చట్టాలు ఎంతో సహాయపడుతున్నాయని అన్నారు.

**SDP**

**HEALTH:**

రాష్ట్రంలో నిర్మాణంలో ఉన్న హైదరాబాద్ టిమ్స్, వరంగల్ మల్టీ స్పెషాలిటీ సహా అన్ని పెద్ద ప్రభుత్వ ఆసుపత్రులలో, ప్రారంభ రోజు నుంచే అన్ని రకాల వైద్య సేవలు అందించాలని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అధికారులను ఆదేశించారు. సనత్ నగర్, అల్వాల్, ఎల్బీ నగర్ లోని టిమ్స్ క్యాంపస్ లు, వరంగల్ లోని మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి, నిమ్స్ విస్తరణ 2025 చివరి నాటికి పూర్తవుతాయని కొద్ది రోజుల క్రితం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించిన నేపథ్యంలో హైదరాబాద్ లో సమావేశం జరిగింది. ఈ సమావేశంలో హైదరాబాద్ లోని ఆరోగ్య, రోడ్లు, భవనాల శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో మంత్రి మాట్లాడుతూ... వైద్య సేవలు ప్రారంభించిన తర్వాత ఏ విధమైన ఆలస్యం జరిగినా ఉపేక్షించేది లేదని పేర్కొన్నారు.

**PN**

**<u>శ్రీధర్ బాబు</u>**

ఆధునిక సాంకేతికత పట్ల విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని రాష్ట్ర ఐ.టి , శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు కోరారు. విద్యా , వైద్య రంగాల పై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ పెట్టిందని ,

పిల్లలకు ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్య అందించడానికే బడిబాట కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈరోజు పెద్దపల్లి జిల్లా, మంథని పట్టణంలో కలెక్టర్ కోయ శ్రీ హర్ష తో కలిసి విస్తృతంగా పర్యటించి పలు అభివృద్ధి పనుల శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు నిర్వహించారు. గత ప్రభుత్వం విద్యా వ్యవస్థను నిర్లక్ష్యం చేసిందని అన్నారు. నిబంధనల ప్రకారం ఉపాధ్యాయుల బదిలీ, పదోన్నతులకు తన వంతు ప్రయత్నం చేస్తానని మంత్రి తెలిపారు.

మరో కార్యక్రమంలో మాట్లాడుతూ మంత్రి... జర్నలిస్టుల సంక్షేమానికి తమ ప్రభుత్వం పకడ్బందీ చర్యలు తీసుకుంటుందని తెలిపారు. పాత్రికేయులు కోరిన విధంగా ఇందిరమ్మ ఇండ్లు, సిఎస్ఆర్ నిధులు, ఇతర సంక్షేమ పథకాలు అమలు లో వారికి ప్రాధాన్యత కల్పిస్తామని అన్నారు.

**పిటిసి, పెద్దపల్లి**

**బండి సంజయ్**

గడిచిన 6 ఏళ్లలో కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధి కోసం 20 వేల కోట్ల రూపాయలకు పైగా నిధులను వెచ్చించినట్లు కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తెలిపారు. కరీంనగర్ జిల్లా హుజురాబాద్ నియోజకవర్గం లో పర్యటించిన కేంద్ర మంత్రి స్థానిక ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి తో కలిసి జాతీయ ఉపాధి పథకం కింద వీణవంకలో 78 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన 18 అంతర్గత సీసీ రోడ్లను, అట్లాగే జమ్మికుంట మండలంలోని గండ్రపల్లి, ఇతర గ్రామాల్లో 78 లక్షల వ్యయంతో నిర్మించిన 13 అంతర్గత రోడ్లను ప్రారంభించారు.

పిటిసి, కరీంనగర్

**జాతీయ విపత్తుల నిర్వహణ అథారిటీ బృందం పర్యటన...**

జిల్లా యంత్రాంగం విపత్తుల నిర్వహణకు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందని నల్గొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి జాతీయ విపత్తుల నిర్వహణ అథారిటీ అధికారులకు తెలిపారు. జాతీయ విపత్తుల నిర్వహణ అథారిటీ అధికారుల బృందం జాయింట్ అడ్వైజర్ నావెల్ ప్రకాష్ , అండర్ సెక్రెటరీ అభిషేక్ బీస్వాల్ , వసీం ఇక్బాల్ ల బృందం రాష్ట్ర విపత్తుల నిర్వహణ అధికారి గౌతమ్ ఆధ్వర్యంలో జిల్లాలో పర్యటించారు. అనంతరం జిల్లా కలెక్టరేట్ లో జరిగిన కార్యక్రమంలో నావెల్ ప్రకాష్ మాట్లాడుతూ జాతీయ విపత్తుల నిర్వహణ అథారిటీ కింద 2021 లో ఆపదమిత్ర వలంటీర్ల వ్యవస్థను ఏర్పాటు చేయడం జరిగిందని , అన్ని జిల్లాలలో ఆపదమిత్రలను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.

పిటిసి, నల్గొండ

**BREAK....**

ఆకాశవాణి ప్రాంతీయ వార్తలు వింటున్నారు. మరిన్ని updates కోసం హైదరాబాద్ ప్రాంతీయ వార్తా విభాగం "ఎక్స్" handle @ air news_hyd ను ఫాలో అవండి. AIR News Hyderabad YouTube Channel ను సబ్ స్క్రైబ్ చేయండి.

**BIS-HELMET:**

దేశ వ్యాప్తంగా ద్విచక్ర వాహనదారుల భద్రత దృష్ట్యా కేంద్ర వినియోగదారుల వ్యవహారాల శాఖ, బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ ( BIS) సంయుక్తంగా BIS సర్టిఫికేట్ పొందిన హెల్మెట్లను మాత్రమే వాడాలని స్పష్టం చేశారు. నాణ్యతా ప్రమాణాలు పాటించకుండా తయారవుతున్న , అమ్ముడవుతున్న హెల్మెట్లపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. అటువంటి హెల్మెట్లను తయారుచేసే సంస్థలు , విక్రయించే రిటైలర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాలను ఆదేశించింది. ఐఎస్ఐ మార్క్ ఉన్న , సర్టిఫికేషన్ పొందిన హెల్మెట్లను మాత్రమే వినియోగించాలని ప్రజలకు శనివారం ఒక ప్రకటనలో స్పష్టం చేసింది.

**NSD**

**KCR:**

మాజీ ముఖ్యమంత్రి , భారత రాష్ట్ర సమితి అధ్యక్షుడు చంద్రశేఖర రావును ఈ ఉదయం హైదరాబాదులోని సోమాజిగూడలో ఉన్న యశోద ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ చేశారు. రెండు రోజుల క్రితం 71 సంవత్సరాల కేసీఆర్ ను నిస్సత్తువ , అనారోగ్యం కారణంగా ఆసుపత్రిలో చేర్చారు. ఆయన మధుమేహం స్థాయిని నియంత్రించి సోడియం లోపం తగ్గించేందుకు చికిత్స చేశారు.

**PN**

**BRS:**

నదీ జలాల కేటాయింపులపై తెలంగాణకు అన్యాయం జరిగిన విషయంపై చర్చించేందుకు నిన్న హైదరాబాద్ లో కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన సంవిధాన్ బహిరంగ సభలో ముఖ్యమంత్రి చేసిన సవాల్ ను అంగీకరించి చర్చలకు సిద్ధంగా ఉన్నానని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు తారక రామారావు తెలిపారు. 72 గంటలలో చర్చల కోసం వేదికను ముఖ్యమంత్రి నిర్ణయించాలని లేదా ఈ విషయమై సీనియర్ పార్టీ నేతను పంపించాలని తారక రామారావు కోరారు. కాంగ్రెస్ నేతలకు నీటి కేటాయింపుల విషయాలు అర్థం చేసుకోవడం కష్టం కావున వివాదానికి సంబంధించిన అంశాలపై చర్చించడానికి 72 గంటలలో అవగాహన కల్పించుకుని చర్చలకు సిద్ధంగా ఉండాలని అన్నారు.

**MIDDAY**

**కాకతీయ యూనివర్సిటీ స్నాతకోత్సవం**

కాకతీయ యూనివర్సిటీ 23వ స్నాతకోత్సవం ఈనెల 7వ తేదీన ఘనంగా నిర్వహించనున్నట్లు యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఆచార్య ప్రతాప్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ముఖ్య అతిథిగా రానున్నారని వెల్లడించారు. 538 మంది విద్యార్థులకు పిహెచ్డి పట్టాలు , బంగారు పతకాలు ప్రదానం చేయనున్నట్లు ఆయన తెలిపారు.

**సౌండ్ బైట్ : వీసీ ప్రతాప్ రెడ్డి**

**పిటిసి, వరంగల్**

ఆపరేషన్ ముస్కాన్

బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగ చేపట్టిన ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమాన్ని సంబంధిత శాఖ అధికారులు విజయవంతం చేయాలని జోగులాంబ గద్వాల జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ శ్రీనివాసరావు కోరారు. ఎస్పీ కార్యాలయంలో పలు శాఖల అధికారులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడు తూ... పోలీస్ శాఖ బాల కార్మికుల నిర్మూలనకు ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని తెలిపారు.

పిటిసి, గద్వాల

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:**

బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించడానికి కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ ముస్కాన్ 11వ విడత కార్యక్రమం ఈనెల 31వ తారీఖు వరకు పటిష్టమైన ప్రణాళికతో అమలు చేయడం జరుగుతుందని భద్రాద్రీ కొత్తగూడెం జిల్లా స్త్రీ, శిశు సంక్షేమ శాఖ అధికారి స్వర్ణలత లెనినా తెలిపారు. బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించడానికి ప్రతి సబ్ డివిజన్ పరిధిలో ఒక ఎస్ఐ, నలుగురు సిబ్బందిని ఒక బృందంగా నియమించినట్లు ఆమె తెలిపారు.

**బైట్ ... స్వర్ణలత లెనినా, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ అధికారి**

పిటిసి, భద్రాద్రీ కొత్తగూడెం

**WEATHER:**

తెలంగాణలో ఈరోజు, రేపు కొన్నిచోట్ల తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షం, ఉరుములతో కూడిన జల్లులు పడే అవకాశం ఉంది. పలు జిల్లాల్లో అక్కడక్కడా ఉరుములతో కూడిన జల్లులు పడే అవకాశం ఉండడంతో యెల్లో అలెర్ట్ జారీ చేశారు. రాష్ట్రంలో అన్ని జిల్లాల్లో అక్కడక్కడా ఈదురుగాలు వీస్తాయి. హైదరాబాద్ నగరంలో కొన్ని ప్రాంతాలలో ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురవవచ్చు.

**PN**

**క్రికెట్**

బార్మింగ్‌హామ్‌లోని ఎడ్జ్ బాస్టన్‌లో జరుగుతున్న రెండో టెస్ట్   నాలుగవ రోజు మ్యాచ్ ఈ మధ్యాహ్నం ప్రారంభమైంది. కడపటి వార్తలు అందే సమయానికి భారత్ 3 వికెట్ల నష్టానికి 177 పరుగులు చేసింది. భారత్ తన మొదటి ఇన్నింగ్స్ లో 587 పరుగులు చేసి, 180 పరుగుల ఆధిక్యంలో ఉంది.

ఎన్.ఎస్.డి

**POSTAL:**

జిహెచ్ఎంసి పరిధిలోని ప్రాంతాల్లో పోస్ట్ మెన్ కు ఇంటి వద్ద తపాలా డెలివరీ చేసేందుకు ఎటువంటి ఆటంకం లేకుండా అనుమతి ఇవ్వాలని భవనంలో లిఫ్టులు ఉపయోగించేందుకు పరిమితులు విధించరాదని జిహెచ్ఎంసి కమిషనర్ రెసిడెన్ట్ వెల్ఫేర్ అసోసియేషన్కు ఆదేశాలు జారీ చేసింది.

**PN**

**END:**

ఆకాశవాణి వార్తలు ఇంతటితో సమాప్తం. తిరిగి సాయంత్రం        7 గంటల   05 నిమిషాలకు జాతీయ వార్తలు వింటారు.

**ALL INDIA RADIO: HYDERABAD**
**REGIONAL NEWS BULLETIN 5TH JULY, 2025**

**SDP: BL (Released at 16:30) PAGE NO: 01**

**PROTECT CHILDREN:** Chief Minister Revanth Reddy stressed the need to provide protection to women and girls from sexual harassment. He lauded Telangana police and other organisers who came together for conducting the State-Level awareness meeting on sexual meeting 'Voice for the Voiceless' in Hyderabad today. Speaking on the occasion, Revanth Reddy said that there was a need to check crimes against women and children and provide legal protection to the victims. He said Congress government was committed to safety of women and children. Chief Minister highlighted that for protection of children, Bharosa Project was introduced and 29 centres are working in coordination for its implementation. The centers will provide legal, medical aid and also counsel the affected children. He pointed out Telangana is the first country in the nation to have child-friendly

courts for the implementation of Bharosa. He said POCSO Act and Juvenile laws were helping in implementing developmental policies of government.SDP 13

**PASHAMYLARAM:** The death toll in the explosion at the Sigachi Industries' pharma plant in Sangareddy district rose to 40 today following the death of one more person who was undergoing treatment in a hospital, officials said. The 48-year-old person from Uttar Pradesh succumbed to his injuries at the hospital, officials said. Nineteen people were undergoing treatment in hospitals as on today, said Sangareddy district Additional Collector Chandrashekar Badugu. Efforts were on to trace nine people missing after explosion at pharma plant in Pashamylaram, officials further said. The process of identifying the deceased and handing over the mortal remains to their family members is going on. PTC 9

**BJP :** BJP's new State President N.Ramachandra Rao has said that the party will always stand by those who trust it, and he is an example of that. He also clarified that there is no harm in leaving the party if those who do not like BJP's policies and decisions**.** Ramchandra Rao took charge as the BJP Telangana state president today. Union Minister Kishan Reddy, MP DK Aruna and many senior leaders participated in the program. Before this, he performed pujas at the Charminar Bhagyalakshmi Ammavari temple. Later, he spoke to the media. He said that everyone in the party is one and there are no differences of opinion among them. Ramchandra Rao alleged that the Congress party has no love for BCs. MIDDAY 9



**BRS:** Working president of Bharat Rashtra Samithi (BRS), K.T. Rama Rao, has accepted the 'challenge' thrown at the party BRS leadership by Chief Minister Revanth Reddy at 'Samvidhan celebration' public meeting yesterday for a debate on the issues pertaining to river water allocation and injustices to Telangana. Speaking to newsmen in Hyderabad today, Taraka Rama Rao said Chief Minister Revanth Reddy can decide the venue of his choice for debate in next 72 hours, or he could send his senior colleague. He asked to make ample preparation in the next 72 hours as issues related to water sharing are difficult to understand for the Congress leaders, while the BRS leaders lived with it all along Statehood movement he countered. MIDDAY 10

**BIS- HELMET :** The Department of Consumer Affairs, and the Bureau of Indian Standards (BIS) have appealed to consumers across the country to use only BIS-certified helmets. The Department has also called for strict enforcement against the manufacture or sale of helmets without BIS certification. The Consumer Affairs in its statement said that BIS carried out more than 30 search-and-seizure operations for misuse of the BIS Standard Mark. The department highlighted that as of June 2025, there are 176 manufacturers across India holding valid BIS

licenses for protective helmets. The Department has observed that many helmets sold on roadsides lack the mandatory BIS certification, posing significant risks to consumers and numerous fatalities in road accidents. NSD 10

**HEALTH:** State Health Minister Damodar Raja Narasimha today directed full-fledged medical services must commence from the day of inauguration at all upcoming major government hospitals in State, including those in Hyderabad and Warangal. The meeting held in Hyderabad came days after Chief Minister Revanth Reddy announced that TIMS campuses at Sanathnagar, Alwal and LB Nagar in Hyderabad, a new multi-speciality hospital in Warangal, and the expansion of Nizam's Institute of Medical Sciences (NIMS) would be completed by the end of 2025. Presiding over a meeting with officials from the Health and Roads & Buildings departments in Hyderabad, the Minister emphasised that no delays would be acceptable once the facilities are inaugurated. The minister said there must be no gaps between inauguration and service delivery," he said. PN 11



**ADD BJP :** Addressing media later, Ramachandar Rao said his top priorities include ensuring the party wins a majority of seats in the upcoming local body elections and strengthening the party from the grassroots level with a focus on improving its rural base. He said not a single promise made in 2023 Assembly election Congress manifesto was fully met by Congress government. MIDDAY

**POSTAL:** The GHMC Commissioner in his order issued said Resident Welfare Associations (RWAs) in GHMC area must allow unrestricted access to postmen for doorstep delivery and permit to use of passenger lifts without any discrimination. He said in the order that RWAs should provide Safe and designated parking spaces for postal delivery vehicles and install and maintain approved letterboxes as mandated under Post Office Act, 2023. The order was issued to GHMC Deputy Commissioners for its implementations by RWAs as Postmen and other Delivery Staff in GHMC area were facing difficulty in giving door delivery of letters like Passports, Driving Licenses, Aadhaar Cards etc., domestic and international parcels from e-Commerce, institutions and retail channels, particularly in Resident Welfare Associations (RWAs), gated communities, high-rise apartments and multi-storied buildings thereby resulting in public grievances. PN 12

**WEAHER :** Light to Moderate Rain or Thunder showers Very likely to occur at FEW places over Telangana today and tomorrow. Thunderstorm accompanied with Lightning is very likely to occur at isolated places in many districts of Telangana. An Yellow alert has been issued. Strong surface winds very likely to prevail at

isolated places in all districts of State. Light Rain or Thunder showers accompanied with gusty wind very likely to occur in parts of Hyderabad city.PN6

**KCR:** Former Chief Minister and Bharat Rashtra Samithi (BRS) president K. Chandrasekhar Rao was discharged from Yashoda Hospital at Somajiguda in Hyderabad this morning, two days after being admitted for health-related complaints. The 71-year-old leader was hospitalised on July 3 after experiencing general weakness. Treatment was started to stabilise his blood sugar levels and correct the sodium deficiency. Visuals released by BRS party yesterday showed Chandra Sekhar Rao holding a meeting with party members from his hospital room, where he was briefed on current political developments in the State. PN 8



**REV CRICKET-IND ENG:** In cricket, India were _____for ______ against hosts England on day 4 in the second Test match of Anderson-Tendulkar Trophy, a short while ago. India were leading by ___ runs. In first inning, hosts scored 407 in response of visitor's score of 587 at Edgbaston Cricket stadium in Birmingham. By the end of day 3 the visitors secured a massive 180-run lead. NSD 5

**HEADLINES:**

1. Chief Minister Revanth Reddy stress on need to check crimes against women and children and provide legal protection to the victims.
2. State Health Minister Damodara Raja Narasimha directs officials for full-fledged medical services from the day of inauguration at all upcoming major government hospitals in State.
3. BJP new State President Ramachander Rao says his top priority is to win majority of seats in upcoming local body elections and strengthen party from grassroots level.
4. Light to Moderate Rain or Thunder showers Very likely to occur at few places over Telangana today and tomorrow.

**ORDER:**

PROTECT CHILDREN- HEALTH - BJP – ADD BJP – PASHAMYLARAM – //**BREAK**// BIS-HELMENT – BRS- KCR – WEATHER- CRICKET- POSTAL – OTHER ITEMS IF ANY …..